మాజీ ఎమ్మెల్యే కిశోర్ జన్మదిన వేడుకలు

మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

రామన్నపేట : మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్‌వీ నాయకులు సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారిలో కడారి సైదు లు, వెంపల్ల నర్సిరెడ్డి, చిప్పలపల్లి నరేందర్, మాదాను ఆంథోని పాల్గొన్నారు.

అడ్డగూడూరు, డిసెంబర్ 16 : మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సోమవారం బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి, పటాకులు కాల్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, నాయకులు కంచర్ల చలపతిరెడ్డి, కుకునూరి వెంకట్‌రెడ్డి, మేకల జగన్, బాలెంల బాబుమహాజన్, కన్నెబోయిన ఏలేందర్, ఇటికాల కుమార్‌స్వామి, మందుల కిరణ్, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడారి స్వామి యాదవ్, బీఆర్ఎస్‌వీ నాయకులు జెట్టి శివ ప్రసాద్, రమేశ్ ఉన్నారు.

మోత్కూరు : పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ మండల, మున్సిపాలిటీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేశ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. జంగ శ్రీను, రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్లు సామ పద్మారెడ్డి, పురుగుల మల్లయ్య, మాజీ వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, కొండ సోంమల్లు, మాజీ సర్పంచులు బయ్యని పిచ్చయ్య, కడమంచి వస్తాద్ పాల్గొన్నారు.

అడ్డగూడూరులో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

గ్రామ పంచాయతీ సిబ్బంది ధర్నాను విజయవంతం చేయాలి

ఆత్మకూరు(ఎం) : సమావేశంలో మాట్లాడుతున్న గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకుడు స్వామి

ఆత్మకూరు(ఎం), డిసెంబర్16 : గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యల పరిష్కారానికి మంగళవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద తలపెట్టే ధర్నాను విజయవంతం చేయాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు నోముల స్వామి, మండలాధ్యక్షుడు కూరెళ్ల కిష్టయ్య కోరారు. మండల కేంద్రంలో సోమవారం వారు మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ సిబ్బందికి బకాయి వేతనాలు చెల్లించాలని, వేతనాల కోసం ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, రెండో పీఆర్‌సీ పరిధిలోకి గ్రామ పంచాయతీ సిబ్బందిని తీసుకోవాలని, జీవో నంబర్60 ప్రకారం వేతనాలు కేటగిరి వారీగా చెల్లించాలని డిమాండ్ చేశారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని కోరారు. సమావేశంలో లక్ష్మయ్య, జ్ఞానేశ్వర్, శ్రీను, రమేశ్, మత్స్యగిరి, యాదగిరి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల ధరలను తగ్గించాలి : సత్యనారాయణరెడ్డి

మాట్లాడుతున్న రైతు సంఘం మండలాధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి

ఆత్మకూరు(ఎం), డిసెంబర్16 : కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎరువుల ధరలను అడ్డగోలుగా పెంచి రైతులపై మోయలేని భారం మోపుతున్నాయని రైతు సంఘం మండలాధ్యక్షుడు తుమ్మల సత్యనారాయణరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం రైతులతో కలిసి మాట్లాడుతూ.. గతంలో డీఏపీ బస్తా రూ.1,350 ఉండగా ఇప్పుడు రూ.1,650కి పెరిగిందని, 20..20 రూ.150, ఇతర కాంప్లెక్స్ ఎరువులన్నింటిపై దాదాపు రూ.100కుపైగా ధరలు పెంచారని తెలిపారు. వెంటనే ఎరువుల ధరలు తగ్గించకుంటే ఆందోళన చేపడుతామన్నారు. ఈ సమావేశంలో రైతులు శ్రీశైలం, గోవర్ధన్, భిక్షం, వెంకట్‌రెడ్డి, సత్తయ్య, మధుసూధన్‌రెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట జడ్పీ హైస్కూల్‌లో అదనపు తరగతి గదిని ప్రారంభిస్తున్న 1977-78 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల చేయూత అభినందనీయం : హెచ్ఎం

రాజాపేట, డిసెంబర్ 16 : పాఠశాలలో అదనపు తరగతి గది నిర్మాణం కోసం పూర్వ విద్యార్థులు చేయూత అభినందనీయమని ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంత, విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయుడు బూరుగు మహేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1977-78 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు నిర్మించిన అదనపు తరగతి గదిని సోమవారం వారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరిని స్ఫూర్తిగా తీసుకొని చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థులు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, జాన య్య, లెనిన్, శ్రీదేవి, అనిత, అరుణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేషనల్ కుంగ్ ఫూ టోర్నమెంట్‌లో బీబీనగర్ మండల వాసికి స్వర్ణ పతకం

ప్రశంసా పత్రాన్ని అందుకున్న భార్గవి

బీబీనగర్, డిసెంబర్ 16 : కుంగ్ ఫూ డూ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని కోట్ల విజయ్ భాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో 5వ కుంగ్ ఫూ పోటీలను సోమవారం నిర్వహించారు. ఈ పోటీల్లో మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల 9వ తరగతి విద్యార్థిని సి.భార్గవి హాజరై బంగారు పతకం సాధించింది. ఈ సందర్భంగా కోచ్ శ్యామ్‌సుందర్ మాట్లాడుతూ ఆడపిల్లలు ఆత్మరక్షణ కోసం కుంగ్ ఫూ ఎంతో దోహదపడుతుందన్నారు.

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి : పాండరి

- ఏడో రోజుకు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

కలెక్టరేట్ ఎదుట దీక్షల్లో పాల్గొన్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

భువనగిరి కలెక్టరేట్, డిసెంబర్ 16 : సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మె సోమవారం ఏడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఉద్యోగులు చెవిలో పువ్వు పెట్టుకుని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. వీరి సమ్మెకు ట్రస్మా జిల్లా అధ్యక్షుడు జలేందర్‌రెడ్డి, నాయకులు యాదయ్య, ప్రభాకర్‌రెడ్డి హాజరై సంఘీభావం తెలిపారు. సమగ్ర శిక్ష సంఘం అధ్యక్షుడు మంగ పాండరి మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. సీఎం రేవంత్ సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొన్నారు.

మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్‌వీ నాయకులు

కేసీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్‌వీ నాయకులు శివప్రసాద్, రమేశ్

రామన్నపేట, డిసెంబర్ 16 : బీఆర్ఎస్ పార్టీ అధినేత, రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్‌ను మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన బీఆర్ఎస్‌వీ నకిరేకల్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు, మాజీ ప్రధానకార్యదర్శి జెట్టి శివప్రసాద్, చినపాక రమేశ్ సోమవారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. మండల రాజకీయాల గురించి ఆరా తీసి స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడి పని చేయాలని కేసీఆర్ సూచించినట్లు వారు తెలిపారు.

సరైన పత్రాలు లేకుండా వాహనం నడిపితే కఠిన చర్యలు : ఏసీపీ

మోత్కూరు, డిసెంబర్ 16 : సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని చౌటుప్పల్ ఏసీపీ పి. మధుసూదన్‌రెడ్డి హెచ్చరించారు. పట్టణంలోని జగ్జీవన్‌రామ్ చౌరస్తాలో పోలీసులు సోమవారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని, హెల్మెట్, నంబర్ ప్లేట్ లేని వాహనాలకు జరిమానా విధించి, కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎస్ఐ డి.నాగరాజు, హెడ్‌కానిస్టేబుల్ నర్సింహ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్

ఆత్మకూరు(ఎం) : పారుపల్లిలో సర్పంచ్‌ల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు రమేశ్‌గౌడ్‌ను ఇంటి వద్ద అదుపులోకి తీసుకుంటున్న ఏఎస్ఐ సైదులు

వలిగొండ : ముందస్తుగా అరెస్టయిన మాజీ సర్పంచ్‌లు అంజిరెడ్డి, శేఖర్

ఆత్మకూరు(ఎం), డిసెంబర్ 16 : అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా మాజీ సర్పంచ్‌లు ఆందోళన చేపట్టే అవకాశం ఉందనే ముందస్తు సమాచారంతో మండలంలోని మాజీ సర్పంచ్‌లను సోమవారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. వారిలో బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు లగ్గాని రమేశ్‌గౌడ్, కూరెళ్ల, కోరటికల్, పల్లెర్ల గ్రామాల మాజీ సర్పంచ్‌లు బాషబోయిన ఉప్పలయ్య, కోల సత్తయ్యగౌడ్, నాయిని నరసింహారెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ సర్పంచ్‌లకు రావాల్సిన బకాయిలను చెల్లించకుండా నిర్బంధ పాలన కొనసాగిస్తుందని విమర్శించారు.

వలిగొండ : పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరుతున్న మాజీ సర్పంచ్‌లను అరెస్టు చేయడాన్ని సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు ఏనుగు అంజిరెడ్డి ఖండించాడు. చిత్తాపురం, వర్కట్‌పల్లి, లింగరాజుపల్లి మాజీ సర్పంచులు ఏనుగు అంజిరెడ్డి, మీసాల శేఖర్, బొడ్డుపల్లి ఉమా కృష్ణలను పోలీసులు సోమవారం అరెస్టు చేశారు.

భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాలేజీ మైదానాన్ని అందుబాటులోకి తేవాలని ధర్నా

భువనగిరి అర్బన్, డిసెంబర్ 16 : మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న గుట్టను చదును చేయించి క్రీడా మైదానంగా మార్చడానికి ఎంతో కృషి చేశాడని, ఆ స్థలాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకుని క్రీడాకారులకు అనుగుణంగా మార్చాలని కోరుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం మైదానంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణాధ్యక్షుడు ఏవీ.కిరణ్‌కుమార్ మాట్లాడుతూ పట్టణంలో మినీ స్టేడియాన్ని ఏర్పాటు చేస్తే క్రీడాకారులకు అనుగుణంగా ఉంటుందనే తలంపుతో దీన్ని క్రీడా మైదానంగా మార్చడానికి మాజీ ఎమ్మెల్యే కృషి చేసినట్లు తెలిపారు.

ఇప్పుడు ప్రభుత్వం మారడంతో దీన్ని పట్టించుకోవడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి క్రీడా మైదానంగా అందుబాటులోకి తేవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగాం పాండు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఇక్బాల్ చౌదరి, ఇట్టబోయిన గోపాల్, తాడెం రాజశేఖర్, చెన్న మహేశ్, శివ, బాలరాజు, నితీశ్, తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : కుర్రారంలో వరి నారు తీస్తున్న వ్యవసాయ కూలీలు

వరి నాట్లు షురూ

రాజాపేట, డిసెంబర్ 16 : మండలంలో రైతులు యాసంగి సాగుపై దృష్టి సారించడంతో వరి నాట్ల పనులు జోరుగా కొనసాగుతున్నాయి. యాసంగిలో ప్రధానంగా చెరువులు, కుంటలు, బోర్ల కింద వరి పండిస్తుంటారు. రాజాపేట మండలంలో ఎక్కడా సాగునీటి ప్రాజెక్టులు లేకున్నా చెరువులు, వ్యవసాయ బోర్లపై ఆధారపడి వరి సాగు చేస్తున్నారు. మండలంలో యాసంగిలో 9 వేల ఎకరాల వరిసాగు చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి పద్మజ తెలిపారు.

భూ నిర్వాసితులకు భూమినే కేటాయించాలి : సీపీఎం

భూదాన్‌పోచంపల్లి, డిసెంబర్ 16 : గౌరెల్లి -భద్రాచలం రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు పరిహారంగా భూమినే ఇవ్వాలని, లేకుంటే బహిరంగ మార్కెట్ ధర ప్రకారం నగదు చెల్లించాలని కోరుతూ సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం చౌటుప్పల్‌లో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రానికి వినతి పత్రం అందించారు. రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతుల పక్షాన సీఎం రేవంత్‌తో చర్చించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకుడు గూడూరు అంజిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు పగిల లింగారెడ్డి, మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, దుబ్బాక జగన్, ప్రసాదం విష్ణు, మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

వైన్స్‌లో చోరీ

కొండమల్లేపల్లి, డిసెంబర్ 16 : మండల కేంద్రంలోని హైదరబాద్ రోడ్డులో ఉన్న శ్రీ లక్ష్మీ వైన్ షాపులో సోమవారం తెల్లవారుజామున దొంగలు పడి నగదు, మద్యం బాటిళ్లను ఎత్తుకెళ్లారు. నిర్వాహకులు తెలిపిన వివరాల ప్రకారం.. వైన్స్ సిబ్బంది ఆదివారం రాత్రి దుకాణం బంద్ చేసి ఇంటికి వెళ్లారు. సోమవారం ఉదయం వచ్చి చూడగా దుకాణం వెనుక ఉన్న ఇనుప తలుపు తెరిచి ఉంది. గుర్తు తెలియని వ్యక్తులు తలుపును తెరిచి సీసీ కెమెరాల హార్డ్ డిస్క్‌తో పాటు రూ.10 వేల నగదు, రూ.30 వేల విలువైన మద్యం బాటిళ్లను ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. ఈ విషయమై తమకు ఫిర్యాదు అందలేదని ఎస్ఐ రామ్మూర్తి పేర్కొన్నారు.

మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్‌వీ నాయకులు

ఆహార అలవాట్లపై విద్యార్థులకు అవగాహన

రాజాపేట, డిసెంబర్ 16 : మండలంలోని పాముకుంట జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ డెవలప్‌మెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆరోగ్యకరమైన ఆహారం కోసం చిట్కాలు అనే అంశం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూక్ష్మ పోషకాలు అధికంగా ఉండే ఆహారాలు, అయోడిన్ లోపం వల్ల కలిగే రుగ్మతలు, ఇతర ఆహారపు అలవాట్ల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు వివిధ ఆహారపు అలవాట్లపై క్విజ్ నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చందా రమేశ్, ఐజీడీ కోఆర్డినేటర్ ప్రవీణ్, డాక్టర్ ప్రదీప్, సత్యానంద్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రుస్తాపురంలో ఉచిత పశువైద్య శిబిరం

తుర్కపల్లి, డిసెంబర్ 16 : మండలంలోని రుస్తాపురం, పెద్దతండా గ్రామాల్లో పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువులకు సోమవారం గర్భకోశ వ్యాధులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు కృత్రిమ గర్భధారణ చేశారు. కార్యక్రమంలో పశువైద్యాధికారులు రాంచంద్రారెడ్డి, సునీత, సూపర్‌వైజర్ భానుచందర్, సిబ్బంది శేఖర్, రవి తదితరులున్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

వలిగొండ, డిసెంబర్ 16 : రామన్నపేట మండల కేంద్రంలోని 132 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో సాంకేతిక సమస్య తలెత్తగా దాని మరమ్మతుల కారణంగా మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్, మండలంలోని రెడ్లరేపాక సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈజె. నరసింహ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కరెంట్ రాదని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

రామన్నపేట : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో మంగళవారం ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనున్నట్లు ఏఈ కోటేశ్వర్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల 132/33 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా లక్ష్మాపురం, ఇంద్రపాలనగరం గ్రామాలకు కరెంటు నిలిపివేస్తామని, ప్రజలు సహకరించాలని కోరారు.

ఆర్థికసాయం

వలిగొండ, డిసెంబర్ 16 : మండలంలోని వెల్వర్తి గ్రామానికి చెందిన ఎడవెల్లి నగేశ్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల కంటి చూపును కూడా కోల్పోయాడు. విషయం తెలుసుకున్న పహిల్వాన్‌పూర్ గ్రామానికి చెందిన ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సోమవారం ఆయన్ను పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సాయం చేశారు.

'గోశాల కూల్చివేతపై డీజీపీ స్పందించాలి'

భువనగిరి అర్బన్, డిసెంబర్ 16 : ఆలేరు మండలం బహుదూర్‌పేట గ్రామంలో గోశాలను కూల్చివేసిన ఘటనపై డీజీపీ వెంటనే స్పందించాలని రామరాజ్యం వ్యవస్థాపకుడు త్యాగరాజు బంటు వీరరాఘవ రెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని రహదారి బంగ్లాలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గోశాలను కూల్చి వేసిన దోషులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని కోరారు.

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న కలెక్టర్ హనుమంతరావు

విద్యార్థులను ప్రోత్సహించేందుకు క్రీడలు

- కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి అర్బన్, డిసెంబర్ 16 : విద్యకు ప్రాధాన్యత ఇస్తూనే విద్యార్థుల మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంపొందించడానికి క్రీడలు కూడా ముఖ్యమని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలను సోమవారం పట్టణ పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం పలు మండలాల నుంచి వచ్చిన క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరించి పరిచయం చేసుకున్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

మొత్తం 1100 మందికి పైగా క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడాధికారి ధనుంజనేయులు, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం: డీఈఓ

మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారి కె.సత్యనారాయణ

బొమ్మలరామారం, డిసెంబర్ 16 : ప్రభుత్వ పాఠశాలలకు దాతల సహకారం అభినందనీయమని జిల్లా విద్యాధికారి కె.సత్యనారాయణ అన్నారు. మండలంలోని ప్యారారం ప్రాథమిక ఉన్నత పాఠశాలకు మాజీ జడ్పీటీసీ చిమ్ముల నర్సింహ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు 20డెస్క్ బెంచీలు, జెర్సీ, షూ, టై బెల్టులను అందించారు. ఈ కార్యక్రమానికి డీఈఓ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు వాటిని అందించి మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని, పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి గ్రామస్తులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి, ఎంఈఓ రోజారాణి, జిల్లా సెక్టోరియల్ అధికారులు శ్రీహరి అయ్యంగార్, పెసరు లింగారెడ్డి, హెచ్ఎం నాగార్జున, టి.రాజు, గిరిధర్‌రెడ్డి, వర్లు, అరుణకుమారి, సంధ్య, నియంత, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఉప్పలమ్మ పాల్గొన్నారు. అనంతరం ప్యారారం గ్రామంలో గల చిమ్ముల నర్సింహారెడ్డి కాంస్య విగ్రహానికి మాజీ ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

విద్యార్థినులకు దుప్పట్లు, రగ్గులు అందిస్తున్న ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, ఎంఈఓ భాస్కర్

వలిగొండ, డిసెంబర్ 16 : మండల పరిధిలోని లోతుకుంట మోడల్ స్కూల్‌లోని విద్యార్థినులకు చలికాలం నుంచి ఉపశమనం పొందేందుకు గాను ప్రభుత్వం నుంచి వచ్చిన దుప్పట్లు, రగ్గులను ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి సోమవారం బాలికలకు అందించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ మోడల్ స్కూల్ విద్యార్థుల సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి కోతుల బెడద, నీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం రూపొందించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తామన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ పి. శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈఓ సుంకోజు భాస్కర్, ప్రిన్సిపాల్ మహీసున్నీసా బేగం, లావణ్య, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీల్లో సరైన వైద్య సేవలందించాలి

- మున్సిపల్ చైర్మన్ రాజు

చౌటుప్పల్ సీహెచ్‌సీలో సిబ్బందితో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

చౌటుప్పల్, డిసెంబర్ 16 : సీహెచ్‌సీల్లో ప్రజలకు సరైన వైద్య సేవలు అందడం లేదని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ సీహెచ్‌సీ సెంటర్‌ను సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోగులతో మాట్లాడి అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం మాట్లాడుతూ వైద్యులు సకాలంలో రావడం లేదని, వైద్యుల మధ్య మనస్పర్థల కారణంగా రోగులు ఇబ్బంది పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యం 300పైగా రోగులు వైద్య సేవల కోసం వస్తారని, కానీ డాక్టర్లు సకాలంలో రాక, అందుబాటులో లేక ప్రైవేటు బాట పడుతున్నారని మండి పడ్డారు. ఉన్నతాధికారులు విచారణ చేపట్టి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

తుర్కపల్లి జేతిరాంతండా వద్ద కాల్వలోకి దూసుకెళ్లిన లారీ

అదుపుతప్పి కాల్వలోకి దూసుకెళ్లిన లారీ

- డ్రైవర్‌కు గాయాలు

తుర్కపల్లి, డిసెంబర్ 16 : మండలంలోని జేతిరాంతండా సమీపంలో గల కాళేశ్వరం కాల్వలోకి ఆదివారం రాత్రి ఓ లారీ దూసుకుపోగా డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాలు.. గజ్వేల్ నుంచి విజయవాడ వైపునకు బియ్యం లోడుతో వెళ్తున్న లారీ మార్గమధ్యంలో జేతీరాం తండా వద్దకు రాగానే అదుపుతప్పి కాళేశ్వరం కెనాల్‌లోకి దూసుకుపోయింది. ఘటనలో డ్రైవర్ సోమేశ్వర్‌కు తీవ్రగాయాలు కాగా స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం భువనగిరి ఏరియా దవాఖానకు తరలించారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. కాగా కాల్వ వద్ద ఎలాంటి హెచ్చరిక బోర్డులు లేకపోవడంతోనే ప్రమాదం సంభవించిందని, ఇలాంటివి కెనాల్ వద్ద తరచూ జరుగుతూనే ఉన్నాయని లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు సంతోశ్ నాయక్ ఆధ్వర్యంలో గిరిజనులు నిరసన తెలిపారు. అర్‌అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదాలు సంభవిస్తున్నాయని ఆరోపించారు. తక్షణమే అధికారులు స్పందించి సిగ్నల్ బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని కోరారు.